## క్లుప్తంగా

### కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు

**గణపవరం:** కంటి సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, తక్షణం వైద్య సహాయం పొందాలని గణపవరం వైఎస్సార్ కంటి వెలుగు అధికారి కె.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పిప్పర పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కాశిపాడు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. దాదాపు 110 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కళ్లజోళ్లు ఉచితంగా అందజేస్తామని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్‌ఎం నిమ్మల వెంకటేశ్వరరావు, ఆరోగ్య సహాయకుడు నామాలరాజు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సత్కారం



నారాయణపురంలో తీడ శ్రీధర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**ఉంగుటూరు:** పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తీడ శ్రీధర్‌ను మంగళవారం ఘనంగా సత్కరించారు. నారాయణపురంలో ఎంపీటీసీ ఛాంబర్ మండల అధ్యక్షుడు బండారు నాగరాజు, సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. శ్యాము హరి సురేష్, లక్ష్మీ నారాయణ, రవికుమార్ రాము శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### ఏలూరు రూరల్ తహసీల్దార్‌గా శ్రీనివాసరావు



ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని కలిసిన ఏలూరు రూరల్ తహసీల్దార్ శ్రీనివాసరావు

**దెందులూరు:** నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటైన తహసీల్దార్‌గా జె.శ్రీనివాసరావు మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. రాజమండ్రి సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి బదిలీపై ఏలూరు రూరల్ తహసీల్దార్‌గా వచ్చినట్టు ఆయన తెలిపారు. తహసీల్దార్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

### ఘనంగా రక్షణ శాఖ ఆవిర్భావ దినోత్సవం

**దెందులూరు:** భారతదేశంలో రక్షణ శాఖ ఏర్పాటు చేసి 141 ఏళ్లు అయిన సందర్భంగా మంగళవారం దెందులూరు సాల్వేషన్ ఆర్మీ చర్చిలో మేజర్ రమణయ్య, మేజర్ సువర్ణ బాయి సాల్వేషన్ ఆర్మీ పతాకాన్ని ఎగురవేశారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దెందులూరు సీహెచ్‌సీలో 20 మంది రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కొవ్వలి సాల్వేషన్ ఆర్మీ చర్చిలో మేజర్ సుబ్బారావు ఆధ్వర్యంలో సాల్వేషన్ ఆర్మీ పతాకాన్ని ఎగురవేశారు.

### నేడు వైఎస్సార్ కాపు నేస్తం ప్రారంభోత్సవం

**దెందులూరు:** గంగన్నగూడెం శ్రీ కృష్ణా కన్వెన్షన్ హాలులో బుధవారం ఉదయం 9 గంటలకు దెందులూరు నియోజకవర్గ వైఎస్సార్ కాపు నేస్తం ప్రారంభోత్సవం, కాపు కులస్తుల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, నియోజకవర్గం కాపు సంఘం అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యుడు పోకల రాంబాబు తెలిపారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని రాంబాబు కోరారు

### లక్ష్య సాధనకు కృషి చేయాలి

**పెదపాడు:** విద్యార్థులు తమ సమయాన్ని చదువుకోసం వినియోగించి లక్ష్యాలను సాధించాలని చైల్డ్ రైట్స్ కమిషన్ మెంబరు డాక్టరు జే రాజేంద్రప్రసాద్ తెలిపారు. పెదపాడు మండలంలోని వట్లూరు గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అనంతరం ఆయన వెట్ గ్రైండర్‌ను పాఠశాలకు బహూకరించారు. ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీరాణి పాల్గొన్నారు.

### పంటల బీమా పథకాన్ని ప్రైవేటుకు అప్పగించొద్దు

**భీమడోలు:** పంటల బీమా పథకాన్ని ప్రైవేటు కంపెనీలకు అప్పగించవద్దని కోరుతూ మంగళవారం ఏపీ రైతు సంఘం, కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో పూళ్లలో ధర్నా నిర్వహించారు. కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, జిల్లా రైతు సంఘం కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పంట బీమా పథకాన్ని ప్రైవేటు కంపెనీలకు అప్పగించేందుకు ప్రభుత్వం ఇచ్చిన జీవో 660ను రద్దు చేయాలన్నారు. అనంతరం వీఏఏకు వినతి పత్రం అందించారు. కె.అప్పారావు, వి.శ్రీరామచంద్రమూర్తి, కోట సారథి, అల్లు హరిబాబు, ఎం.వెంకట అప్పారావు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్యే వాసుబాబు
- వాడవాడలా మండపాల ఏర్పాటు
- గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు



ఉంగుటూరు: ఎమ్మెల్యే వాసుబాబును శాలువాతో సత్కరించి మెమెంటో అందజేస్తున్న వర్తక సంఘ సభ్యులు



పెదవేగి: రాయన్నపాలెంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహానికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

**ఉంగుటూరు:** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. నారాయణపురంలో గణపతి వర్తక సంఘం ఆధ్వర్యంలో 71వ వార్షిక వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే వాసుబాబును గణపతి వర్తక సంఘం అధ్యక్షుడు, ఉప సర్పంచి అడపా శ్రీను, వర్తక సంఘం కార్యదర్శి వై.దుర్గారావు, సంఘం ప్రతినిధులు రఘు, రత్తయ్య, అప్పలరాజు, శేఖరం, వేమూరి గంగాధరం, గణేష్ యూత్ సభ్యులు వాసుబాబును సత్కరించారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, మండల వైసీపీ అధ్యక్షుడు మరడ మంగరావు, ఎంపీటీసీ సభ్యులు బండారు నాగరాజు, నాయకులు పుప్పాలగోపి, పి.బాలకృష్ణ పాల్గొన్నారు.

**వాడవాడలా గణనాథుడికి ప్రత్యేక పూజలు**

**భీమడోలు:** గణనాథుని చవితి ఉత్సవాలు సోమవారం నుంచి వాడవాడలా వైభవంగా ప్రారంభమయ్యాయి. భారీ విగ్రహాలను కొలువైన స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. భీమడోలు, పూళ్ల, గుండుగొలను, ఎంఎంపురం, సూరప్పగూడెం, పోలసానిపల్లిలో పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున స్వామివారిని మేళతాళాల నడుమ విగ్రహాలను ఊరేగించి అనంతరం ప్రతిష్ఠించారు. స్వామికి ఇష్టమైన నేపథ్యాలను సమర్పించారు. భీమడోలులోని మన్మహ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో 59వ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవకమిటీ నిర్వాహకులు భక్తులు అందించిన ఆభరణాలను అలంకరించారు. పూళ్లలోని వినాయకుని గుడి వద్ద స్వామి వారికి 72వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండో రోజైన మంగళవారం సింధూర వర్ణంలో భక్తులకు మన్మహా స్వామి దర్శనమిచ్చారు. గుండుగొలను, పూళ్ల రెడ్డి నాయుడు పేట ఏరియాలో ప్రతిష్ఠించిన గణేశ్ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు.



పెదపాడు: సత్యవోలులో విఘ్నేశ్వరస్వామిని దర్శించుకున్న జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ప్రసాదరావు దంపతులు, మహిళలు



నిడమర్రు: బువ్వనపల్లిలో గణనాథుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, వైఎస్సార్ సీపీ నేతలు



పెదపాడు: స్వయంభూ విఘ్నేశ్వరస్వామి

**పోతునూరులో..**

**దెందులూరు:** పోతునూరులో విఘ్నేశ్వరస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 9 రోజుల పాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తలారి రామకృష్ణ అన్నారు. మంగళవారం గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**గణనాథుడికి ప్రత్యేక పూజలు**

**పెదవేగి :** పెదవేగి మండలంలోని కొండలరావుపాలెం, రాయన్నపాలెంలో ఏర్పాటుచేసిన పలు వినాయక మండపాలను ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి సోమవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**ఆలయల్లో గణనాథుని నామస్మరణ**

**పెదపాడు:** మండలంలోని సత్యవోలులో ఏర్పాటు చేసిన గణనాథునికి జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు తొలిపూజ చేసారు. స్వామి వారికి ప్రత్యేకంగా తయారు చేసిన ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. పలు గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

**బువ్వనపల్లిలో..**

**నిడమర్రు:** గణపతి నవరాత్రి ఉత్సవాలు పెదనింద్రకొలను, బువ్వనపల్లి, పత్తేపురం, అడవికొలను, బావాయిపాలెంలో సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. బువ్వనపల్లిలో గణపతి విగ్రహాలను ఎమ్మెల్యే వాసుబాబు దర్శించి పూజలు చేశారు. వెజ్జు వెంకటేశ్వరరావు, సంకు సత్యకుమార్, సంకు నాగేశ్వరు, జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి తదితరులున్నారు.



భీమడోలు: సింధూర వర్ణంలో భక్తులకు దర్శనమిచ్చిన మన్మహ గణనాథుడు



పెదవేగి: కొండలరావుపాలెంలో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న దృశ్యం



భీమడోలు: పూళ్ల రెడ్డినాయుడుపేటలో పూజలు చేస్తున్న యువకులు, నిర్వాహకులు

# ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందించాం

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- భోగాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం



లబ్ధిదారుడికి స్థలానికి సంబంధించిన పట్టా అందజేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

**పెదవేగి :** ప్రజల అవసరాలను గుర్తెరిగి ఇంటి వద్దకే సంక్షేమాన్ని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందిస్తోందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం భోగాపురంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. భోగాపురం పంచాయతీ ప్రకాష్‌నగర్‌లో ఎమ్మెల్యే కొఠారుకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఎమ్మెల్యే గ్రామంలోని డాక్టర్ వైఎస్సార్, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని సందర్శించి స్వామికి పూజలు చేశారు. ఈ సందర్భంగా దాదాపు 15 ఏళ్లుగా ఏ ఆధారం లేకుండా నివాసముంటున్న 62 కుటుంబాల అభ్యర్థన మేరకు వారికి స్థల స్వాధీన ధ్రువపత్రాల పట్టాలను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అందించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు జేజేలు పలికారు. అనంతరం ఆయన గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందుతున్నాయా అని ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పథకాల లబ్ధిదారులతో మాట్లాడి వారికి అందిన లబ్ధిని కరపత్రాల ద్వారా వివరించారు. అర్హత ఉండి పథకాలు అందని వారి వివరాలు సేకరించి న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు, వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి సూచించారు. గ్రామంలోని ఇతర సమస్యలపై ఆయన ఆరాతీసి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, మాజీ ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, వైఎస్సార్ సీపీ నేత ఆళ్ల సతీష్‌చౌదరి, మండల పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు, కొప్పాక సొసైటీ చైర్‌పర్సన్ చళ్లగొళ్ళ భూస్వామి, సర్పంచ్ దిమ్మిటి నాగమల్లేశ్వరి, ఉపసర్పంచ్ అబ్బదాసు రూతమ్మ, అంకన్నగూడెం ప్రెసిడెంట్ దుక్కిపాటి మహాలక్ష్ముడు, గ్రామ నాయకులు దిమ్మిటి రమేష్, మరీదు బాలస్వామి, వేగుంట అచ్యుతరావు, నెక్కలపు జగన్మోహన్‌రావు, నడిపల్లి రామరాజు, కొమ్మిరపు నారాయణ, పురిటిపాటి సుబ్బారెడ్డి, అబ్బదాసు సుబ్బారావు, గొళ్ళ సత్యనారాయణ, రాజువరపు వెంకట్రావు, ఇతర ప్రజా ప్రతినిధులు, సొసైటీ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు సభ్యులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు భోగాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం**

**పెదవేగి :** మండలంలోని భోగాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు తెలిపారు. మంగళవారం రాత్రి ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి మధ్యాహ్నం 3:30 గంటల నుంచి రాత్రి 9:30 వరకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సొసైటీ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జానంపేట బాబు కోరారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ ఆరోగ్యం



ఎమ్మెల్యే వాసుబాబుకు జగనన్న సురక్ష కార్యక్రమం వివరాలను అందజేస్తున్న అధికారుల బృందం

**గణపవరం:** పేదల ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వరమని, అధికారులు సమన్వయంతో పనిచేసి పేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం గణపవరం తహసీల్దార్ పమ్మిలక్ష్మి, ఎంపీడీవో జ్యోతిర్మయి, పీహెచ్‌సీ వైద్యాధికారులు పులపర్తి సంతోష్, కె.ప్రియాంక వైద్య సిబ్బంది క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వాసుబాబును కలిసి మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వివరాలను తెలియజేశారు. గణపవరం పీహెచ్‌సీ పరిధిలో 9, పిప్పర పీహెచ్‌సీ పరిధిలో 10 వైద్య శిబిరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యేకు వివరించారు. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో వలంటీరు, ఏఎన్‌ఎం, సీహెచ్‌వోలతో కూడిన బృందం ఇంటింటా ఆరోగ్య సర్వే చేసి అవసరమైన వారికి వారి ఇంటి వద్దనే 7రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి టోకెన్లు ఇస్తామని, ఆ టోకెన్లతో వైద్య శిబిరానికి వస్తే నిపుణులైన వైద్యులతో సేవలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం 45రోజులపాటు నిర్వహించనున్నట్లు వారు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సీహెచ్‌వో జాలాది విల్సన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**విద్యార్థులకు బస్‌పాస్‌ల పంపిణీ**

**ఉంగుటూరు:** ఆర్టీసీ అందిస్తున్న బస్సు పాస్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు స్పష్టం చేశారు. నారాయణపురం హైస్కూల్లో హెచ్‌ఎం మీరాసాహెబ్ అధ్యక్షతన విద్యార్థులకు మంగళవారం బస్సు పాస్‌లు దాత వైఎస్సార్ సీపీ నాయకుడు బళ్ల త్రిమూర్తులు సహాయంతో పంపిణీ చేశారు. దాతను ను ఎమ్మెల్యే వాసుబాబు అభినందించారు. దాతకు ఆర్టీసీ డిపో మేనేజరు వైఎస్ఎస్ మూర్తి మెమెంటో అందజేసి సత్కరించారు. వంద మంది దివ్యాంగులకు, 295 మంది విద్యార్థులకు బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగారావు, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, బళ్ల త్రిమూర్తులు పుప్పాల గోపి, పెనుగొండ బాలకృష్ణ, అడపా శ్రీను, పొత్తూరి శ్రీనివాసరాజు, ఆర్టీసీ పీఆర్వో డి. విజయకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### శాశ్వత భూ హక్కు కల్పించేందుకే రీ సర్వే

**పెదపాడు:** రైతులకు వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకంలో శాశ్వత హక్కు కల్పించేందుకు రీ సర్వే చేస్తున్నట్లు ప్రత్యేక డిప్యూటీ తహసీల్దార్ రౌతు నాగరాజు తెలిపారు. పెదపాడు మండలంలోని సకల కొత్తపల్లిలో సర్పంచ్ చేపేని రంగారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రీ సర్వే వల్ల రైతులకు కలిగే లాభాలను వివరించారు. మండల సర్వేయరు కోదండరామ్ గ్రామ రెవెన్యూ అధికారి అల్లు ప్రసాద్ గ్రామ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.



# నవరత్నాలతో పెరిగిన ప్రజల జీవన ప్రమాణం



జల్లికొమ్మరలో వృద్ధురాలి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వాసుబాబు

**గణపవరం:** రాష్ట్ర చరిత్రలో ఇంతవరకూ లేనన్ని సంక్షేమ పథకాలు అమలుచేసి, ప్రతి కుటుంబానికీ పథకాల లబ్ధి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందించిందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం సాయంత్రం గణపవరం మండలం జల్లికొమ్మరలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం 201వ రోజు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తూ, నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు సొమ్ము జమ చేస్తోందన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అర్హతే ప్రామాణికంగా కుల, మత, పార్టీ, వర్గ బేధాలు లేకుండా అందజేస్తున్నామని చెప్పారు. ప్రజలకోసం అనేక పథకాలు అమలుచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అందరూ అండగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం ఆయా కుటుంబాలకు అందించిన లబ్ధిని వాసుబాబు వివరించారు. అనంతరం వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గడపగడపకు కార్యక్రమం ద్వారా తెలుసుకున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామని ఆయన అన్నారు. రానున్న ఎన్నికలలో విజయం సాధించి మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్న విషయం స్పష్టమవడంతో ప్రతి పక్షాలు పచ్చమీడియాతో కలిసి కుట్ర రాజకీయాలకు తెర తీశాయన్నారు. సీఎం జగన్‌కు ప్రజల అండ మెండుగా ఉందని ఆయన అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కురెళ్ల వెంకటరత్నం, ఎంపీటీసీ సభ్యుడు బుద్దాల వెంకటేశ్వరరావు, గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కురెళ్ల త్రిమూర్తులు, సొసైటీ అధ్యక్షుడు బుద్దాల అర్జున్, వైఎస్సార్ సీపీ నాయకులు ఆవుల కొండయ్య, కవల గెరటయ్య, మద్దాల రాజు, శెట్టిరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అగ్నిప్రమాద బాధితులకు చేయూత

**దెందులూరు:** దెందులూరు కాశీకాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల తోట రామాంజనేయులు, మంగతాయారు వారి కుమారులకు చెందిన రెండిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయని, వారికి చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున రూ.14 వేలు నగదు, బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసినట్టు సంస్థ అధ్యక్షుడు మేకా లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం కాశీ కాలనీలో అగ్నిప్రమాద బాధితులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సంస్థ సభ్యుడు, పీ నాగార్జునరావు, ఏనుగు రామకృష్ణ, ఎం. లక్ష్మణరావు, వీ.చంద్రశేఖరరావు మాట్లాడుతూ ఏడేళ్లుగా జిల్లాలో వివిధ మండలాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తీవ్ర బాధిత కుటుంబాలకు చేయూత స్వచ్ఛందద సేవా సంస్థ తరపున నగదు, పెన్షన్, నిత్యావసర వస్తువులు అందిస్తామన్నారు. తమ సంస్థ నిర్ణయం మేరకు కాశీ కాలనీలో అగ్నిప్రమాద బాధితులకు సాయం అందిస్తామని వివరించారు.

### ఆకట్టుకున్న నాటిక ప్రదర్శన

**పెదపాడు:** బాలికలు బాల్య వివాహంపై అవగాహన కలిగి ఉండాలని క్రాఫ్ట్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్ రవిబాబు తెలిపారు. పెదపాడు మండలంలోని పాతముప్పర్రులో సర్పంచ్ సహకారంతో పంచాయతీ బాలలతో చిన్నతనంలోనే పెళ్లి కారణంగా చితికిన బాల్యం అనే వీధి నాటికను మంగళవారం ప్రదర్శించారు. ఈ నాటికలో బాలలకు బాల్య వివాహం చేయడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ రూప, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ వాయిదా

**దెందులూరు:** దెందులూరు నియోజకవర్గ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన ఆటల పోటీలు వర్షాల కారణంగా వాయిదా వేశామని కోఆర్డినేటర్ కే.రాజగోపాల్ తెలిపారు. మంగళవారం కొవ్వలి ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడుతూ వాయిదా వేసిన పోటీలు ఈ నెల 23న శనివారం కొవ్వలి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తామన్నారు. 22న పెదవేగి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఉదయం 9 గంటలకు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలకు మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను మాత్రమే తీసుకురావాలన్నారు.